క్లుప్తంగా

ముషీర్‌నగర్ సమస్యలు పరిష్కరించండి



సిరికొండ : మండలంలోని ముషీర్‌నగర్ గ్రామస్తులు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను సోమవారం హైదరాబాద్‌లో కలిసి సమస్యలను వివరించారు. పల్లె చెరువు తూము మరమ్మత్తులు, కాలువ నిర్మాణం, పైపులైన్ నిర్మాణం ఇతర పనులను చేయించాలని వారు ఎమ్మెల్యేతో వివరించారు. ఇరవై రోజుల్లో పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. లస్కర్, రాజు, గంగాధర్, గజన్‌లాల్, రాంచందర్, నాసీలాల్, బీమా తదితరులు ఉన్నారు.

బాధితులకు పరామర్శ



సిరికొండ : మండలంలోని న్యావనందిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్‌ను మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. నరేందర్ తండ్రి నారాయణ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. రావుట్లలో కాంగ్రెస్ నాయకుడు సామెల్‌పై తేనేటీగలు దాడి చేయడంతో అతడిని పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి ఎర్రన్న, బాలరాజ్‌నాయక్, చందర్, నరేష్, భూషణ్, మల్లేష్ యాదవ్, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

రైతులపై ప్రభుత్వం వివక్ష



సిరికొండ : అకాల వర్షాలతో పంటలు ధ్వంసమై అన్నదాతలు ఆగమవుతున్నా వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి విమర్శించారు. మండలంలోని రావుట్ల, జగదాంబతాండ, మెట్టు తాండాల్లో ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి వడ్లు పూర్తిగా రాలిపోయి ధ్వంసమైన పొలాలను, తడిచిన ధాన్యంను మాజీ ఎమ్మెల్సీ సోమవారం పరిశీలించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కిసాన్ ఖేత్ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రన్న, మండలాధ్యక్షుడు రవి, యూత్ అధ్యక్షుడు భూషన్‌రెడ్డి తదితరులున్నారు.

కవి చెన్నశంకర్‌కు సత్కారం



నిజామాబాద్ సిటీ : తెలుగు వెలుగు సాహితీ సంస్థ, ఎస్వీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్‌కు చెందిన కవి చెన్న శంకర్‌ను ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎంసీ ఫంక్షన్ హాల్ పటాన్‌చెరు హైదరాబాద్‌లో కవి సమ్మేళనంలో సాహితీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌కు చెందిన చెన్న శంకర్‌ను సభ్యులు ఘనంగా సత్కరించారు. శంకర్ కవి పద్యాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఎస్ మూర్తి, దాలి నాయుడు, నవనీత, రవీందర్, నాశేశ్వరం శంకరం పాల్గొన్నారు.

పుప్పాల రవికి సన్మానం



నిజామాబాద్ నాగారం : నగరంలోని శివాజీ నగర్ మున్నూరు కళ్యాణ మండపంలో శివాజీ నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల లింగం, శెట్టి రాజు, పాలకవర్గం, ఏడు తర్పల పెద్ద కాపుల ఆధ్వర్యంలో డాక్టరేట్ సాధించిన పుప్పాల రవిని ఘనంగా సన్మానించారు. గల్ఫ్ దేశాలలో తెలంగాణ ప్రజలు పడుతున్న బాధలు ఇబ్బందులు అలాగే వారి కుటుంబాల బాధలను గ్రంథంగా రచించి డాక్టరేట్ పొందడం అభినందనీయమని వారన్నారు. డాక్టరేట్ సాధించిన మున్నూరు కాపు ముద్దుబిడ్డయిన పుప్పాల రవిని ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అభినందించారని కార్యక్రమంలో పాలకవర్గం, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా శిక్షణ

నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ట్రైనింగ్ కోర్సులను పకడ్బందీగా నిర్వహిస్తామని డీఈవో దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం కోటగల్లి ప్రభుత్వ పాఠశాలలో టీటీసీ కోర్సు చేసినవారికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ జూన్ 11వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. అభ్యర్థులకు ఆయా రంగాల్లో నిపుణులతో శిక్షణ ఇస్తామన్నారు. కుట్టు, అల్లికలు ఇతర శిక్షణ కార్యక్రమాలను ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో ఘనంగా మేడే..

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు జెండాలు ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. కార్మికులందరికీ సంఘాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని కార్మిక నాయకులు పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తెలంగాణ యూనివర్సిటీలో జెండా ఎగురవేసి మే డే వేడుకలు జరుపుకుంటున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది



డిచ్‌పల్లిలో..



జక్రాన్‌పల్లిలో..



ధర్పల్లిలో ..



ఇందల్వాయిలో ..



ఎల్లారెడ్డిపల్లిలో..



గద్కోల్‌లో..



నగరంలోని సీపీఐ ఆధ్వర్యంలోని ర్యాలీలో కోలాటాలు



బీడీ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో..



మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



జక్రాన్‌పల్లిలో సపాయి కార్మికులకు సన్మానం



నగరంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

కారోబార్లు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్ : జీపీల్లో పనిచేస్తున్న కారోబార్లు, సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేకుంటే 5వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్లు, సిబ్బంది యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక మారుతి, జిల్లా అధ్యక్షుడు సురాజి సుధాకర్ డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం, డీపీఓ జయసుధకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ పేరుతో జీవోనెంబర్ 51ని ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఆ జీవోను సవరించాలన్నారు.



సమ్మె నోటీసును చూపుతున్న ప్రతినిధులు

ఎళ్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటా

నిజామాబాద్‌నాగారం : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎళ్ల వేళలా అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా తెలిపారు. సోమవారం నగరంలోని కంఠేశ్వర్ హౌసింగ్ బోర్డు కాలనీల కమ్యూనిటీ హాల్‌లో 19, 20, 41, 42లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనలతో కార్యకర్తల మధ్య అనుబంధాన్ని పెంచుతుందన్నారు. హైదరాబాద్ రోడ్డు, వర్ని రోడ్డు, ఆర్మూర్ రోడ్డు, బోధన్ రోడ్లను వెడల్పు చేసి అందమైన సెంటర్ మీడియన్ లైట్లు, పచ్చని చెట్లని ఏర్పాటు చేశామన్నారు. పిల్లకు ఆడుకోవడానికి చిల్డ్రన్ పార్కులు, పెద్దలు సేదతీరాడానికి పార్కులు, కసరత్తులు చేసుకోవడానికి ఓపెన్ జిమ్ లని ఏర్పాటు చేశామన్నారు. యువత ఉపాధి కోసం ఐటీహబ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. నగరంలో అభివృద్ధిని గులాబీ సైనికులు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ లావణ్య జగత్ రెడ్డి, 20వ డివిజన్ ఇంచార్జ్ నాయిని సుజన్, యెండల ప్రసాద్, 41 డివిజన్ మాజీ కార్పొరేటర్ చాంగు భాయి, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తేజస్విని కార్పొరేటర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

మాల ఉద్యోగుల సంక్షేమానికి కృషి

నిజామాబాద్‌నాగారం : మాల ఉద్యోగుల సంక్షేమ సంఘానికి అండగా ఉండి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా తెలిపారు. సోమవారం కంఠేశ్వర్‌బైపాస్ చౌరస్తాలో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రూ. 50లక్షలతో నిర్మించనున్న సందర్భంగా ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ దండునీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, దండుశేఖర్, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు స్వామిదాస్, కార్యదర్శి సీహెచ్ దేవిదాస్, నీలిగిరి రాజు, ఎస్ఏవో శ్రీనివాస్, పీవో పోశెట్టి, ఏడీఈ అశోక్, ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఘనంగా భూలోకం చలపతిరావు జయంతి



నిజామాబాద్ నాగారం : సైక్లింగ్ అసోసియేషన్‌ను జిల్లాకు పరిచయం చేసిన దివంగత జిల్లా అధ్యక్షులు భూలోకం చలపతిరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సైక్లింగ్ సంఘానికి చేసిన సేవను కొనియాడారు. అనంతరం స్నేహసొసైటీలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్ సుబేదార్, సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శి విజయ్‌కాంత్ రావు, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, శ్రీధర్‌రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



సిరికొండ : మండల కేంద్రంతో పాటు రావుట్ల, తాటిపల్లి, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, న్యావనంది తదితర గ్రామాల్లో ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి 844 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. ఆయా గ్రామాల్లో 517 మంది రైతుల పంటలు దెబ్బతిన్నాయని ఏవో తెలిపారు. ఎమ్మారై నాగన్న,ఏఈవోలు సతీష్ ఉన్నారు.

రైతులను ఆదుకోవాలి



సిరికొండ : వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని రావుట్ల గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను, తడిచిన ధాన్యంను ఆయన సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: మంచిర్యాలలో ఏప్రిల్ 29, 30 తేదీల్లో జరిగిన కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో గిరిరాజ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కాలేజీకి చెందిన లావణ్య, శ్రీకాంత్, బందునాయక్ బంగారు పతకాలు, సంతోష్, మల్లేష్ కాంస్యపతకం సాధించారు. క్రీడాకారులను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అభినందించారు.

సంక్షిప్తం

లొంక ఆలయం పరిసరాల్లో బోరుబావి తవ్వకం

సిరికొండ : మండల కేంద్రంలో ఉన్న లొంక రామలింగేశ్వర స్వామి గ్రామాలయంలో బోరుబావి తవ్వకం పనులను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి సోమవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన బోర్‌వెల్స్ యాజమాని రాజుల గంగాధర్ ఉచితంగా బోరు వేయించాడు. ఆలయ కమిటీ సభ్యులు భూపతిరాజు, సంతోష్, రాజ్‌కుమార్, గంగాధర్, సురేష్, గంగాదాస్, లక్ష్మీనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

ఎల్లమ్మగుట్ట స్వాగత తోరణం ప్రారంభం

నిజామాబాద్ నాగారం : నగరంలోని ఎల్లమ్మగుట్టలో నూతనంగా నిర్మించిన స్వాగత తోరణంను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ న్యాలం రాజు,యెండల ప్రదీప్, యెండల ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు. దుబ్బా స్మశాన వాటిక పనులని ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా పరిశీలించారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం ధర్మారం(ఎం) ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరిగింది. వీడీసీ అధ్యక్షుడు నర్సయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జక్కుల మల్లేష్‌లు ఆలయ ర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ దాసరి శ్రీనివాస్, నారాయణ, గోపీ, సాయిలు, కిషన్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

వడ్లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డిచ్‌పల్లి : మండలంలోని గొల్లపల్లి, అమృతాపూర్, నడిపల్లి, బీబీపూర్, డిచ్‌పల్లి, దూస్‌గాం, ముల్లంగి(బి) గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ పి.శ్రీనివాసరావు సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని సొసైటీ అధికారులు, సిబ్బందికి సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన షేక్ వాజిద్ ఈ ఏడాది జనవరి 24న దుబాయిలో ఆత్మహత్య చేసుకుని మృతిచెందగా, ఎమిరెట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం వారి కుటుంబానికి ఆదివారం ఆర్థికసాయాన్ని అందజేసింది. ఈటీసీఏ చారిటీ కో ఆర్డినేటర్ షేక్ అహ్మద్ శాదుల్లా వాజిద్ కుటుంబానికి రూ. 54,500 చెక్కు పంపిణీచేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పీచర కిరణ్‌కుమార్, అధ్యక్షుడు రాధారపు సత్యం సర్పంచి భరత్, ఎంపీటీసీ శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఎంఆర్‌పీఏఫ్ జిల్లా అధ్యక్షుడు ఖాజా మొయినుద్దీన్, భూమయ్య, ఖలీమ్, మునీర్ పాల్గొన్నారు.

విజయలక్ష్మికి బెస్ట్ శ్రమశక్తి అవార్డు



నిజామాబాద్‌నాగారం : బీఆర్‌టీయూ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మికి బెస్ట్ శ్రమశక్తి అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంత్రి మల్లారెడ్డి ఆమెకు అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్రంలోని సంఘటిత అసంఘటిత రంగాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులకు ఈ అవార్డులను అందజేశారు.

నిరుపేద కుటుంబానికి ‘ధన్‌పాల్’ భరోసా

సుభాష్‌నగర్ : నగరంలోని నాగారంలో గల దొడ్డికొమురయ్యకాలనీలో వర్షానికి టార్పాలిన్ కప్పుకొని జీవనం సాగిస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ భరోసా కల్పించారు. వర్షంలో తడుస్తున్న వృద్ధ తల్లీ కొడుకులను చూసి చలించిపోయారు. వారిని స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యామ్నాయంగా గదిలో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రథమ పౌరురాలు మేయర్ డివిజన్‌లోనే నిరుపేదల పరిస్థితి ఈ విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో వారికి పూర్తి సహాయసహకారాలు అందిస్తానన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దొడ్డికొమురయ్య కాలనీలో అకాల వర్షాల కారణంగా నిరుపేద ఇల్లు కూలిపోవడంతో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ రూ. 10 వేలు, నిత్యావసర సరుకులు బాధిత కుటుంబానికి అందజేశారు. మిస్టర్ డెవలప్‌మెంట్‌గా చెప్పుకొనే స్థానిక ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త దొడ్డికొమురయ్యకాలనీ బాధలు తెలుసుకోవాలన్నారు. సమస్యలను గాలికి వదిలివేసి కబ్జాలపైన శ్రద్ధ చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు పుట్ట వీరేందర్, నాగొల్ల లక్ష్మీనారాయణ, గంగాధర్, కిశోర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబంతో వర్షంలో మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

కళ్లకు గంతలతో జేపీఎస్‌ల నిరసన



మోపాల్‌లో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు



జక్రాన్‌పల్లిలో..



డిచ్‌పల్లిలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన తెలియజేశారు. సోమవారం నాటికి సమ్మె మూడోరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ సమయంలో మూడేళ్లకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు ధీరజ్, నవీన్, హరీష్, మల్లేష్, చైతన్య, మోహన్, వెంకట్, శ్యామ్, సునీత పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి మండల పరిషత్తు కార్యాలయం ముందు వారు కళ్లకు గంతలతో నిరసన చేపట్టారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు చాంద్‌మియాబాగ్ సర్పంచ్ కిషన్‌నాయక్ మద్దతు పలికారు. నిరసన కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అనిల్, శ్రీనివాస్, హరిష్, శ్రీధర్, జయంత్, ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి : తమ డిమాండ్ల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శు (జేపీఎస్) లు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరింది. డిచ్‌పల్లి మండలంలోని 28 మంది జేపీఎస్ లు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టెంటు వేసుకుని సమ్మె కొనసాగిస్తున్నారు. సమ్మెలో జేపీఎస్ లు సునీల్, సల్మాన్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఖలీల్‌వాడి : మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో పలువురు యువకులు సోమవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నగరంలోని బాబాన్‌సాబ్ పహాడ్ చెందిన వాజిద్, సమత్ ఫరాజ్‌లతో వారి అనుచరులు మాజీ మేయర్‌సంజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రతో యువకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మేయర్ సంజయ్

కంటివెలుగు శిబిరం ప్రారంభం

డిచ్‌పల్లి : మండలంలోని సాంపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ అంతరెడ్డి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖజీవీనా, అప్తొమెట్రిస్ట్ చంద్రశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ వజీర్, సూపర్‌వైజర్ సమాధానం, ఏఎన్ఎం సుమలత, అంగన్‌వాడీ టీచర్స్, ఆశావర్కర్లు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,900	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	57,072	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	35	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- ఏజెంట్ - 10.15,4.25
పొన్నియన్ సెల్వన్ 2 - 1.15, 7.25, 10.35
స్క్రీన్-2- రా రా పెనిమిటి -11.00
విరూపాక్ష -1.25,7.30,10.25
కిస్ కా భాయ్- కిసి కీ జాన్ (హిందీ)-4.25
స్క్రీన్-3 - పొన్నియన్ సెల్వన్ 2 -10.20, 4.30
ఏజెంట్ -1.30,7.40,10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- పొన్నియన్ సెల్వన్ 2 - 12.25, 7.00, 10.30 -విరూపాక్ష-3.55
స్క్రీన్-2- సిసు(ఇంగ్లీష్) -1.05
ఏజెంట్ - 3.20, 6.40, 10.00
స్క్రీన్-3- ఈవిల్ డెడ్ రైజ్ (ఇం) - 2.35, 7.10
సిసు(ఇంగ్లీష్) -4.55; విరూపాక్ష -9.30
స్క్రీన్-4- కిస్ కా భాయ్ - కిస్ కీ జాన్ - (హిందీ) -1.30,4.40,10.05
సిసు(ఇంగ్లీష్) -7.50

దేవి పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్ కిసి కా భాయ్–కిసి కీ జాన్ (హిందీ)
లలితామహల్ ఏజెంట్
విజయ్ విరూపాక్ష